# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

- కోరుట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- బీఆర్ఎస్‌లో పలువురి చేరికలు



కోరుట్ల : బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్‌తో పార్టీలో చేరిన యువకులు

మెట్‌పల్లి, నవంబర్ 6: అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని కోరుట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల అన్నారు. పట్టణానికి చెందిన కాంగ్రెస్, బీజేపీతో పాటు వివిధ యువజన సంఘాలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కోరుట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్లకు మద్దతు ప్రకటించారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారికి సంజయ్ కల్వకుంట్ల, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కష్టపడి పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు తప్పకుండా ఉంటుందన్నారు. తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, రాబోయే రోజుల్లో అధికారంలోకి చేపట్టే పథకాల గురించి ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కో ఆప్షన్ సభ్యులు లింగంపల్లి సంజీవ్, కుత్బొద్దీన్ పాషా పాల్గొన్నారు.

### భీమునిదుబ్బ కాలనీలకు చెందిన యువకుల చేరిక

కోరుట్ల, నవంబర్ 6: పట్టణంలోని ప్రకాశం రోడ్డు, భీమునిదుబ్బ కాలనీలకు చెందిన యువకులు కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సమక్షంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. యువకులకు సంజయ్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సంజయ్‌తోనే కోరుట్ల నియోజకవర్గ ప్రగతి సాధ్యమని, విద్యా, వైద్య రంగంలో కోరుట్లకు సముచిత స్థానం దక్కడం ఖాయమని యువకులు పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి సంజయ్ గెలుపునకు కృషి చేస్తామని తీర్మానం చేశారు. ఇక్కడ మున్సిపల్ ఉపాధ్యక్షుడు గడ్డమీది పవన్, నాయకులు ఆడెపు మధు, సాయినీ రవీందర్‌రావు, సురేశ్, సృజన్, తదితరులున్నారు.

### ఆర్య వైశ్య సంఘం సభ్యులతో సమావేశం

మెట్‌పల్లి, నవంబర్ 6: పట్టణంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తనకు మద్దతు ఇవ్వాలని, ఆర్యవైశ్యులకు అండగా ఉంటానని హామీ ఇచ్చా రు. తన తండ్రి కల్వకుంట్ల విద్యాసాగర్‌రావును ఆదరించి నాలుగు సార్లు గెలిపించారని, అదే ఆదరణను తనపై ఉంచి దీవించాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ ఆర్యవైశ్య సంఘం రాంబాబు, నాయకులు మహాజన్ నర్సింహులు, పుల్లూరి నవీన్‌కుమార్, శ్రీనివాస్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలే

- సాగునీరు, కరెంట్‌కు ఇబ్బందులే..
- ఆగం కావద్దు.. ఆలోచించి ఓటు వేయండి
- గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ కల్వకుంట్లకు మద్దతుగా నాయకులు ఎన్నికల ప్రచారం



మల్లాపూర్: వాల్గొండ గ్రామంలో మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మెట్‌పల్లి, నవంబర్ 6: పట్టణంలోని 19వ వార్డుల్లో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు సతీమణి సరోజన ఇంటింటా తిరుగుతూ ఓటు అభ్యర్థించారు. విద్యాసాగర్‌రావును నాలుగు సార్లు ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించారని, అదే ఆదరణను తమ కొడుకు సంజయ్‌పై చూపించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తారని అన్నారు. ఆమె వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, కౌన్సిలర్లు ఎనగందుల వనజ, చెర్లపల్లి లక్ష్మి, కొమిరెడ్డి జ్యోతి, ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ జరుపుల భారతి, నాయకులు చెర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, ఆకుల ప్రవీణ్, గజం లక్ష్మి, రవికాంత్, సారథిగౌడ్, గాజె చిన్నరాజరెడ్డి పాల్గొన్నారు.

కోరుట్ల, నవంబర్ 6: పట్టణంలోని 22వ వార్డులో సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సతీమణి కల్వకుంట్ల దీప్తి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య, మహిళా ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఇక్కడ కౌన్సిలర్లు ఆడెపు కమల, బట్టు రాధిక, యాటం పద్మ, బలిజ పద్మ, కో ఆప్షన్ సభ్యురాలు రెంజర్ల కల్యాణి, ఎంపీటీసీ గుగ్గిళ్ల ప్రియాంక-సురేశ్, మాజీ కౌన్సిలర్ రియాజ్, నాయకులు సందె శ్రీపతి, అతిక్, నత్తి రాజ్‌కుమార్, అర్బాజ్ తదితరులున్నారు.

**కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు తప్పవని, సాగునీరు, కరెంట్‌కు తీవ్ర ఇబ్బందులు ఉంటాయని బీఆర్ఎస్ శ్రేణులు అన్నారు. వ్యవసాయానికి సాగునీరు, 24 గంటల కరెంట్ ఇస్తున్న బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని కోరారు. ఈ మేరకు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.**

కోరుట్ల, నవంబర్ 6: పట్టణంలోని షిర్డీ సాయిబాబా దేవాలయంలో సోమవారం సంజయన్న బీఆర్ఎస్ టీమ్ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల గెలుపు కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కోరుట్ల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పిడుగు రాధ-సందయ్య, నాగులపేట్ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, ధర్మారం సర్పంచ్ ఇప్ప మంగ - రాజేందర్, ఎంపీటీసీ సుభాష్ రెడ్డి, మోహనరావుపేట్ సర్పంచ్ మల్లారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ల సురేశ్ గౌడ్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు నత్తి రాజ్ కుమార్, నాయకులు బండి నరేశ్, ముత్తిరెడ్డి, సాగర్, విజయ్, నారాయణ రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

మల్లాపూర్, నవంబర్ 6: వాల్గొండ, వాల్గొండ ఎస్టీ తండా గ్రామాల్లో కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ కల్వకుంట్లకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సర్కారు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. అంతకు ముందు గ్రామంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో సంజయ్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక్కడ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దేవర సురేశ్ రావు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కాటిపల్లి ఆదిరెడ్డి, ఆర్బీఎస్ జిల్లా డైరెక్టర్ దేవ మల్లయ్య, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మైదాస్ శ్రీనివాస్, సర్పంచులు దండిక గంగు, ధరంసోత్ కళావతి, ఎంపీటీసీ క్యాతం సుజాత, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్, నవంబర్ 6: కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల భారీ మెజార్టీతో గెలవాలని కోరుట్ల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పిడుగు రాధ-సంధయ్య ఆధ్వర్యంలో సోమవారం సర్పంచులు, ఎంపీటీసీలు సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తెలియజేస్తూ ప్రచారాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచులు కేతిరెడ్డి భాస్కర్‌రెడ్డి, సరికెల్ల మల్లారెడ్డి, ఇప్ప మంగ-రాజేందర్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు నత్తి రాజ్‌కుమార్, ఎంపీటీసీ నాగిరెడ్డి సుభాష్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గుగ్గిల్ల సురేశ్‌గౌడ్, బండి నరేశ్, ముత్తిరెడ్డి, సాగర్, విజయ్, నారాయణరెడ్డి, నాగరాజు, బీఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం, నవంబర్ 6 : గోదూర్ గ్రామంలో సర్పంచ్ సోమ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట ఉప సర్పంచ్ తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు సత్వడి పురుషోత్తం, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కారెక్కిన కాంగ్రెస్ నాయకుడు

కాంగ్రెస్ నాయకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 6: మెట్‌పల్లి మండలం కోనరావుపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పుల్ల కిషన్‌గౌడ్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సోమరవారం మెట్‌పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కిషన్‌గౌడ్‌తో పాటు గాంధారి లక్ష్మీనర్సయ్య బీఆర్ఎస్‌లో చేరగా, ఎమ్మెల్యే విద్యాసార్‌రావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు ప్రస్తుత ఎన్నికల మ్యానిఫెస్టోకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మారు సాయిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నల్ల తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ వార్డు మెంబర్లు

బీఆర్ఎస్‌లో చేరిన వార్డు మెంబర్లు, మహిళలు, యువకులు

కోరుట్ల రూరల్, నవంబర్ 6: వెంకటాపూర్ గ్రామంలో ఎంపీపీ తోట నారాయణ, జిల్లా సర్పంచుల ఫోరం గౌరవాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావు ఆధ్వర్యంలో బీజేపీ వార్డు మెంబర్లు, యువకులు, మహిళలు సోమవారం పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమాభివృద్ధి పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు బాస గంగారెడ్డి, వేంకటేశ్వరస్వామి ఆలయ అధ్యక్షుడు కట్కం రాజేశ్, సహకార సంఘం అధ్యక్షుడు గడ్డం ఆదిరెడ్డి, ఉప సర్పంచ్ ముస్తఫా, బీఆర్ఎస్ కార్యకర్తలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 6: మెట్లచిట్టాపూర్, జగ్గసాగర్, ఆత్మకూర్, సత్తక్కపల్లి గ్రామాల్లో సెర్ప్(ఐకేపీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీటీ సీఎస్ ఉమాపతి సోమవారం ప్రారంభించారు. రైతులు ప్యాడీ క్లీనర్ ద్వారా శుద్ధి చేసిన ధాన్యాన్ని ఆరబెట్టిన తర్వాతే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. కార్యక్రమాల్లో సెర్ప్ ఏపీఎం విమోచన, సీసీ అశోక్, వెంకటరమణ, శ్రీనివాస్, పురుషోత్తం, ఏఈవోలు, కార్యదర్శులు, వీవోఏలు, సీఆర్పీలు, రైతులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో..

ఇబ్రహీంపట్నం, నవంబర్ 6: మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకారం ఆధ్వర్యంలో సోమవారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్‌లో జిల్లా కో-ఆపరేటివ్ అధికారి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర రూ.2203ను పొందాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి సురేందర్, సహకార సంఘం సీఈవో సతీశ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటరు అవగాహన సదస్సు

కోరుట్ల, నవంబర్ 6: పట్టణంలోని మెప్మా భవనంలో సోమవారం సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్, ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ ప్రోగ్రాం (స్వీప్) కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పురపాలక సంఘం పరిధిలోని మెప్మా రిసోర్స్ పర్సన్లు, మహిళా సంఘం సభ్యులకు ఓటరు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రాజేశ్వర్ మాట్లాడుతూ, ఓటు హక్కును అందరూ వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం ఓటు హక్కు వినియోగంపై ప్లకార్డులు ప్రదర్శిస్తూ మున్సిపల్ కార్యాలయం నుంచి జాతీయ రహదారి మీదుగా కొత్త బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ తీశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మెప్మా ఆర్పీలు ఉన్నారు.